నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 04. 2025 | www.navatelangana.com

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి



నవతెలంగాణ మహబూబ్ నగర్
పెన్షనర్ల సమస్యలు కొత్త సంవత్సరంలోనైనా పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు కే రామదాసు డిమాండ్ చేశారు. శుక్రవారం డీటీఓ శ్రీనివాసులు డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలం గాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్ ప్రధాన కార్యదర్శి బి నరసింహ, కోశా ధికారి పి.మృత్యుం జయరాజు, ఉపా ధ్యక్షులు జి రాములు, కార్యదర్శి టి లక్ష్మణ్ , కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి : ఎమ్మార్పీఎస్

నవ తెలంగాణ- మిడ్జిల్



ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సొంతంగా కృషి చేస్తానని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని పాఠశాల బలోపేతానికి సొంతంగా కృషి చేస్తానని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వాడ్యాల్ ఆంజనే యులు చెప్పారు. శుక్రవారం మండలంలోని రాణి పేట పిఎస్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ప్యూరిఫై ఫిల్టర్ వాటర్‌ట్రై, బెల్టులు సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు సమకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ, సావిత్రిబాయి జయంతిని ప్రభుత్వము అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి విద్యార్థి కూడా సావిత్రిబాయి పూలే లాగా ఎదగాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్నది నిరుపేద ఎస్సీ ఎస్టీ, బీసీ , మైనార్టీ పిల్లల చదువు కుంటున్నారని తెలిపారు. పేద పిల్లలు చదువుకుంటున్న పాఠశాలలో అన్ని రంగాలలో ప్రభుత్వం అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాలను విద్యార్థులకు, అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి ,మండల విద్యాధికారి, సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, హెచ్ఎం మోహన్, ఉపాధ్యాయురాలు ప్రభావతి, మాజీ సర్పంచ్ నిరంజన్, పంచాయతీ కార్యదర్శి, సుదర్శన్, నాయకులు శ్రీధర్, మనీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ

నవతెలంగాణ - బాలానగర్



జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి తన సొంత నిధులతో శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దరే వెళ్లి. చిన్నరేవెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలబాలికలకు జనంపల్లి అనిరుద్ రెడ్డి రంగారెడ్డి గూడా మాజీ సర్పంచ్ శశికళరెడ్డి మాతృమూర్తి పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్‌నాయక్. కెఎస్ఆర్ వెంకట్ రెడ్డి,చిన్న రేవెల్లి మాజీ సర్పంచ్ చంద్రమౌళి, యాదయ్య గౌడ్,పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో పూజలు

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి రోజు గ్రామంలో పట్టు వస్త్రాలు ఊరేగించి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ కృష్ణయ్య ,నారాయణ రెడ్డి, నరెందర్, మైనోద్దీన్, గోపాల్ యాదవ్ నర్సింహులు, బక్క బాలయ్య, మల్లేష్, శ్రీనివాస్ చారి, గణేష్‌చారి, మల్లేష్ ఆలయ పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల మహాపడిపూజ

నవతెలంగాణ నవాబ్ పేట..
మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో అయ్యప్పస్వాముల మహ పడిపూజ ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో కొల్లూరు రమణ గురుస్వామి, అయ్యప్ప స్వాములు, నవాభ్‌పేట్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విస్లావత్ తులసిరామ్ నాయక్,వాసు యాదవ్ నర్సింహ చారి రఘు గుప్త,చందర్ నాయక్,సాలె నాగప్ప,కంకంటి కృష్ణయ్య, రత్నబాబు,వెంకటేష్ గౌడ్ సురేందర్ రెడ్డి, ఖాజ మైనోద్దీన్ వెంకటయ్య భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

మహిళల హక్కులే మానవ హక్కులు

నవతెలంగాణ హన్వాడ



మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారి నినదించిన మహిళ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ అభివృద్ధి సాధ్యమని, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయ్ పూలె అని బుద్ధా అరమా నిర్మాణకమిటీ జిల్లా అధ్యక్షులు పతేపురం బాలకిష్టయ్య నాయకులు అన్నారు. దేశం లో ఉన్నత విద్య నభ్యసించిన తొలి ఆధునిక మహిళ సావిత్రి బాయి పూలే అన్నారు. అమ్మ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ మహిళలు చదువు కుంటేనే ప్రగతి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండా లక్ష్మయ్య ,చిన్న చెన్నారెడ్డి, కిందిటి కిరణ్ ,జంబూలయ్య, రాజు, రాంచంద్రయ్య, నరేందర్ ,ప్రవీణ్, ఉషణయ్య, మహేందర్, ఎర్ర కిష్టయ్య, నర్సింలు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక

మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్లు, నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డ్ పార్క్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

జడ్చర్ల : మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత శుక్రవారం ఉదయం 8గంటలకు జడ్చర్ల హౌసింగ్ బోర్డ్ లోని మున్సిపల్ పార్కు ఏరియాలో పర్యటించారు. పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పార్కులో చుట్టూ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని అభివృద్ధి కమిటీ సభ్యులకు చైర్ పర్సన్ పుష్పలత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటస్వామి, ప్రహ్లాద రావు, ఆనంద్ రెడ్డి,సాంగ్ దేవ్,జనార్ధన్, కాలనీవాసులు శాలువాలతో చైర్ పర్సన్ ను ఘనంగా సన్మానించారు..

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ
మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన చైర్ పర్సన్ శ్రీమతి కోనేటి పుష్పలత నరసింహులు మున్సిపాలిటీలో పని చేస్తే కార్మికులందరికీ దుస్తులను పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమమే ముఖ్యమని వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి,కుమ్మరి రాజు, శశికిరణ్, జ్యోతి,చైతన్య చౌహన్ నాయకులు కోనేటి నరసింహులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి పాపిరెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్: చిన్నపిల్లల హక్కుల కోసం ఉద్దేశించిన చట్టాల అమలులో భాగంగా పిల్లల రక్షణ, సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి.పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో బాలల హక్కులు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జడ్జి ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ఎలాంటి లోపాలు లేకుండా కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు ఇచ్చే శిక్షణలో బాలల హక్కులు, చట్టాలు, రక్షణ,సంరక్షణ వంటి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు సెషన్స్ జడ్జి శారదా దేవి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర, ప్యానల్ అడ్వకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ వనిత సావిత్రిబాయి పూలే

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న :ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం
- సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం : కేవీపీఎస్
- ప్రజా సంఘాలనాయకులు,అధికారులు


మహబూబ్‌నగర్‌లో..


కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్
మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పలువురు చైర్మన్లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ లో ప్రధానంగా విద్య , వైద్య , ఉపాధి తోపాటు వ్యవసాయం అభివృద్ధి పైన ఎమ్మెల్యే అత్యంత శ్రద్ధ చూయిస్తున్నారని అన్నారు.మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కు ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత,డీసీసీప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శ్యామ్యుల్, నాయకులు నవనీత, సహజ, ప్రవీణ్ కుమార్ తో పాటు రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ రెడ్ క్రాస్, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేటి తరాలకు స్ఫూర్తిదాయకం: కేవీపీఎస్
సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం గురుమయ్య అన్నారు. శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గర్ల్సి హాస్టల్ లో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి హాస్టల్ వార్డెన్ స్వప్న ప్రియ గారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం కురుమయ్య, జిల్లా అధ్యక్షుడు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త సాంఘిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువు కొని తన తోటి మహిళలకు బాలికలకు చదువులు నేర్పించిన భారతదేశంలోని తొలి ఉపాధ్యాయురాలని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలోకేవీపీఎస్ టౌన్ అధ్యక్షులు ఆదివిష్ణు, జిల్లా నాయకులు మనోహర్, శ్రీను,మహిళా విభాగం నాయకురాలు, వసంత, భార్గవి, లక్ష్మి, సత్తెమ్మ, కొండమ్మ, శాంత, చెన్నమ్మ, సంగీత పాల్గొన్నారు .

స్త్రీ అక్షర జ్యోతి, మహిళ దిక్సూచి
వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి
జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆనాటి బహుజన సమాజానికి అక్షరాలు నేర్పిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సంస్కర్తగా, చదువుల తల్లిగా, సమాజసేవయే పరమావధిగా, సాహిత్యం అనే ఆయుధంతో నవ సమాజాన్ని నిర్మించిన అక్షరజ్యోతి ప్రజలందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించిన గొప్ప వ్యక్తి సావిత్రి బాయి పూలే అని వారు అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు, అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాలు పాలమూరు లేబర్ సంఘం ఆధ్వర్యంలో ..
ప్రజా సంఘాలు పాలమూరు లేబర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ గోపాలకృష్ణ నిర్వహించిన శుక్రవారం మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతి స్థానిక లిబుద్ధ భవన్‌లి రైల్వే స్టేషన్ దగ్గర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ ,లేబర్ సంఘం జిల్లా కన్వీనర్ గోపాలకృష్ణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బుర్ర సురేష్ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మిట్ట యాదయ్య ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ నాయకులు పులిజాల రవి కిరణ్ కళాకారుల సంఘం ఎర్ర నరసింహ రంగస్వామి రాజారాం , వడ్ల రాకేష్, రియాజుద్దీన్, అఖిల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా ప్రకటించడం హర్షణీయం -మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్
నవతెలంగాణ నవాబ్ పేట..
సావిత్రిభాయి పూలే భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ హర్ష వ్యక్తం చేశారు.

పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి: బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్
జడ్చర్ల: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల మండల కేంద్రం లోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో పూలే సావిత్రిబాయి పూలే విగ్ర హాలకు బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగు పల్లి కృష్ణ యాదవ్‌పూలమాలలు వేసి నివా ళుల ర్పించారు. కార్యక్రమంలో బీసీజాగృతి సేన నాయకులు జహంగీర్ పాషా ,నిరంజన్, గొడుగు నర్సిములు, లింగం పేట్ శేఖర్,గోపాల్,సురభి విజయ్ కుమార్,శివరాములు,కట్ట శివ శంకర్, పాల్గొన్నారు.

జడ్చర్ల: జ్యోతిబాపూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పిట్టల మురళి,కౌన్సిలర్లు రఘురాం గౌడ్, ప్రశాంత్ రెడ్డి,కోనేటి నరసింహులు కరాటే శీను, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట: మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నాగ్య నాయక్ మహిళా ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సం మండల ఎంఈఓ నాగ్య నాయక్ ,మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయురాలు విద్యార్థునులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి గన్నేరు మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వేణు గౌడ్,పాఠశాల ఉపాధ్యాయురాలుసరళ, యాదమ్మ, స్వప్న, సుమిత్ర,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: పముఖ విద్యావేత్త ,సంఘసంస్కర్త యుగదూత అయిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవం శుక్రవారం "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనం "లో నిర్వహించారు. ఈ సందర్భంగా జి .అన్నమ్మ రిటైర్డ్ టీచర్ నాగసాల(జడ్చర్ల మండలం) గారిని వారి రిటైర్మెంట్ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ప్రకాష్ (అధ్యక్షులు)నయీ మద్దీన్ (కార్యదర్శి) ఆశీర్వాదం, సిరాజుద్దీన్ ,జమీల బేగం ,చలపతి శంకర్ బాబు ,బుచ్చిరెడ్డి ,ఎస్. యాదగిరి, శివసాగర్ లు పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఎదగాలి
మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ మిడ్జిల్
సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి ,కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, హెచ్ఎంలు, నర్సింలు, జానకమ్మ, మోహన్, సరస్వతి, జోసెఫ్, వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు సాయన్న, శ్రీనివాసులు, సుదర్శన్, వెంకటేష్, నాయకులు, రాజేశ్వర్ తిరుపతి, సురేష్ మాదిగ, శ్రీధర్ ఆంజనేయులు, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదర్శ వనిత సావిత్రిబాయి పూలే
జడ్చర్ల : ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఆదర్శ వనిత సావిత్రిబాయి పూలే - డా. సుకన్య సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక శాస్త్రాల విభాగం మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. సుకన్య నిర్వహించారు.అనంతరం తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో సావిత్రి భాయి పూలే కు గుర్తుగా మొక్క నాటి నీళ్ల పోశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. నర్మద, డా. శ్రీనివాసులు, సతీష్ రెడ్డి, డా. మాధురి, డా. సులేమాన్, పుష్పలత, ప్రవీణ్ కుమార్, డా. నందకిషోర్, నాగరాజు, డా. నరసింహులు, డా. సదాశివయ్య డా. నరసింహారావు, డా. వెంకటయ్య, డా. రుక్కియా భాను, సురయా జబీన్, డా. నాగలక్ష్మి, జయ లీల, డా. రాజేశ్వరి, డా. వెంకటయ్య, లత, రజని, వెంకటేశ్వర్లు, విక్రమ్ కుమార్, డా. నరసింహులు, శివుడు, విటల్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల వ్యకస హర్షం

నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేసిందని ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మహబూబ్ నగర్ మండలం లో ని అప్పయపల్లి ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, ఉపాధ్యక్షులు వి హన్మంతు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ మేడం, లక్ష్మి, అంజమ్మ,,ముంతాజ్, ప్రవీణ్, ఉషన్న, సలమ వుద్దీన్, సోహల్,వెంకటస్వామి, ఆంజనేయులు, యువకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.


జడ్చర్లలో..


మిడ్జిల్‌లో..









7,8,9 తేదీలలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

- జిల్లా గౌరవాన్ని నిలబెట్టేలా ప్రతిషాత్మకంగా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
జిల్లాలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించేందుకు అవకాశం లభించిందని జిల్లా గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ఇన్స్పైర్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కమిటీల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు . అంతకు ముందు సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లాకు రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అవకాశం లభించిందని రాష్ట్రంలోని ముప్పైముడు జిల్లాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నందు వల్ల ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వసతి, రవాణా, పార్కింగ్ వంటి ప్రధానమైన విషయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిలని కోరారు. జడ్చర్లలో ని పోలేపల్లి సెజ్ లో ఉన్న ఎస్.బి.కె.యం ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈ నెల 7,8,9 తేదీలులో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఉంటుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో కార్యక్రమాన్ని సమీక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు .స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ నిరంతరం కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని,ఈ కార్యక్రమం నిర్వహణకు 25 కమిటీలు ఏర్పాటు చేసినట్లు, ఈ కమిటీలలో వివిధ శాఖల అధికారులు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.33 జిల్లాల నుంచి 2500 మంది విద్యార్థులు గైడ్ టీచర్లు సైన్స్ ప్రదర్శనలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పేరును గుర్తుంచుకునేలా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మిడ్జిల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా రేవంత్ రెడ్డి హామీ

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి



నవ తెలంగాణ- మిడ్జిల్
మిడ్జిల్, ఊరుకొండ ఉమ్మడి మండలం నుండి జెడ్పీటీసీగా రాజకీయంలోకి వచ్చానని మిడ్జిల్ , ఊరుకొండ మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి స్థానిక మండల నాయకులు సత్యం గుప్తాతో కలిసి శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగృహంలో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలతో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించారు. మిడ్జిల్ నుంచి జడ్పీటీసీ గెలుపొంది, ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మిడ్జిలు ప్రజలు చూపించన రాజకీయమే నా ఎదుగుదలకు ఎంతో కృషి చేసిందని తెలిపారని చెప్పారు.జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎంతో కష్టపడి పని చస్తున్నారని తెలిపారు. మండల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చినట్టు చెప్పాలని ఆయన తెలిపారు.హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరం

నవతెలంగాణ- జడ్చర్ల
కిష్టారం గ్రామంలో ఉచిత మెగా వైద్య ,రక్తదాన శిబిరం జడ్చర్ల మండలం క్రిష్టారం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ డాక్టర్ ల బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ,షుగర్ , కంటి కి సంబం ధించిన మందులను ఉచిత ంగా ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో 300 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. అదేవిధంగా 30 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఇస్తారం గోపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం వారికి రక్తదాన ధృవ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కుడు కిష్టారం గోపాల్ రెడ్డి భాగంశివ,భాగం వెంకటేష్, యాదయ్య,భీమయ్యలు పాల్గొన్నారు



విద్యార్థుల్లో సేవా దృక్పథం గొప్పది

- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థి దశలోనే సేవా దృక్పథం ఏర్పడటం చాలా గొప్ప విషయమని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన వారికి అండగా తాము ఉన్నామంటూ జిల్లాల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థులు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.6,21,100/ విరాళాలు సేకరించిన జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలను అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ శుక్రవారం ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య, వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ పత్రిక

నవతెలంగాణ పెబ్బేరు



ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి పత్రిక వారధిగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో అంబేద్కర్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో నూతన సంవత్సరం నవతెలంగాణ క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి వచ్చేలా కథనాలు వ్రాయాలన్నారు. నవతెలంగాణ పత్రిక పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడు, రంజిత్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, ఎల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఉమేష్ గౌడ్, శివకుమార్, వినయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 సంవత్సరపు డైరీ, క్యాలెండర్ ను వనపర్తి డిఈఓ అబ్దుల్ ఘని ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవనంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.విద్యా అభివృద్ధి, సామాజిక అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. విద్యార్థులలో నాణ్యమైన విద్యనందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.10వ తరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు మంచి గ్రేడులు సాధించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యయనం, ఆధ్యాపనం సామాజిక లక్ష్యాలతో పనిచేస్తున్న టిఎస్ యుటిఎఫ్ అని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, సెక్టోరియల్ అధికారి శేఖర్, ఏఎంఓ మహానంది, గోపాల్పేట ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, పానుగల్ ఎంఈఓ బి.శ్రీనివాసులు, శ్రీరంగపూర్ ఎంఈఓ హనుమంతు, టీఎస్ యుటిఎఫ్ నాయకులు కే జ్యోతి, బి. వెంకటేష్ పి. శ్రీనివాస్ గౌడ్ , ఎండి హమీద్ చిరంజీవి, తిమ్మప్ప, ఎ.వెంకటేష్, అరుణ ,అశ్విని ,జి.మురళి రాముడు, అయోధ్య రాముడు, సూరయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు పురపాలక కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రం లో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీ సంచిత్ గంగ్వార్ పర్యటించారు. మొదటగా పట్టణంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను సందర్శించి అక్కడ బిల్డింగ్ పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న మున్సిపల్ షట్టర్ కాంప్లెక్స్ యొక్క పూర్తి వివరాలను మున్సిపల్ చైర్-పర్సన్ కరుణశ్రీ సాయినాథ్ అడిషనల్ కలెక్టర్ కి వివరించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న నూతన వెజ్ మార్కెట్ ను సందర్శించి కాంపౌండ్ చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా మార్కెట్ కాంపౌండ్ చుట్టూ పచ్చదనం ఉండలనే ఉద్దేశంతో వివిద రకాల మొక్కలు వెదురు,బొంగు,బొగణవి, గన్నేరు, సపోట, నందివర్ధనం, ఖర్జూర, మంధారం మరియు పారిజాతం లాంటి మొక్కలను మొత్తం కలిపి 1500 వరకు నాటే కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ పార్వతిదేవి, చిన్న ఎల్లరెడ్డి,మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు, స్థానిక వైద్య అధికారి శ్రీ హరినాథ్ రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అనిల్ కుమార్, జూనియర్ మార్కెట్ సూపర్వైజర్ నిరంజనమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు ఉద్యోగాలలో హైకోర్టు అన్యాయం

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ హైకోర్టు ఉద్యోగాలలో ఎస్సి, ఎస్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జా సహదేవుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 13 రకాల డిపార్ట్మెంట్లలో 1637 ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేసిందని ఈ నోటిఫికేషన్ లో అధిక సంఖ్యలో 1200 ఉద్యోగాలను ఈ డబ్ల్యు ఎస్, ఓసి లకు కల్పిస్తూ నోటిఫికేషన్ ఇచ్చిందని వారన్నారు. అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 400 పోస్టులను కేటాయించిందని ఆయన అన్నారు. రిజర్వేషన్ ద్వారా రావాల్సినటువంటి ఉద్యోగాలను అగ్రకులాలు దొంగ దారిన దారి మళ్లించి ఉద్యోగాలు పొందుతున్నారని రాజ్యాంగ వ్యతిరేకంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చి ఎస్సీ ఎస్టీ ఉద్యోగాలను దొబ్బి తింటున్నారని , కొన్ని జిల్లా కోర్టులలో ఎస్సీలకు ఒక పోస్టు ఉండి ఏడబ్ల్యూఎస్ వాళ్లకు ఐదు పోస్టులు ఉన్నాయని ఇంకా కొన్ని జిల్లాల్లో ఎస్సీలకు జీరో ఉద్యోగాలు ఉన్నాయని అక్కడ వారికి ఐదు ఉద్యోగాలు గా ఉన్నాయని ఈ అన్యాయాన్ని అందరూ ఏకమై ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నోటిఫికేషన్లు రద్దుచేసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగాలు పెంచి నోటిఫికేషన్ వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రవి, కోశాధికారి నాగరాజు, మండల అధ్యక్షులు విజయకుమార్, బిజ్జా వెంకటేష్, కురుమూర్తి , గోవింద్ ,నరసింహ, తదితరులు ఉన్నారు.

బాలకృష్ణకు నివాళ్లు

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఒకటో వార్డుకు చెందిన టీఆర్ఎస్ నాయకులు బోయిని బాలకృష్ణ మరణించారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతి చెందిన బాలకృష్ణ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు.ఆయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల శారద ,అశోక్ ,కే లక్ష్మీనారాయణ, బండారి కృష్ణ, నందిమల్ల రమేష్, ఎంపీ గౌస్, బాలు నాయుడు, డేనియల్, గో కం శివ, రాము, శీను తదితరులు ఉన్నారు.

అధికారుల పర్యవేక్షణ లేకనే అలసత్వమా ?

- సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు
- ఖాళీ కుర్చీలే ప్రజలకు దర్శనాలు...
- ప్రజా పాలనలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విధులకు హాజరు...

నవతెలంగాణ - మదనాపురం





మదనాపురం మండలం రెవెన్యూ అధికారులు విధులకు హాజరు కావడంలో అలసత్వం వహిస్తున్నందుకు మండల ప్రజలు తీవ్ర స్థాయిలో దుమ్మెత్తి పోస్తున్నారు.ఉదయం 10 గంటలకు హాజరు కావలసిన అధికారులు 11 గంటలు అయినా హాజరు కాకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తూ తమ పనులు కార్యాలయంలో దినరోజు పెండింగ్లో పడుతున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు.గత కొన్ని నెలల నుండి ఇదే తంతు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేస్తున్నారు.దినరోజు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.జూనియర్ అసిస్టెంట్ల అధికారుల నుండి ఆర్ ఐ, రికార్డు అధికారులు, కంప్యూటర్ అధికారులు ఉదయం పదకొండున్నర, పన్నెండు గంటల సమయంలో రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సాయంత్రం నాలుగు, నాలుగున్నర మధ్యలో వెళ్ళిపోతున్నట్లు వెల్లడిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం పనిచేసే అధికారులు కరువయ్యారని, ఇలా ఉంటే అధికార వ్యవస్థ నుండి తమకు న్యాయం జరిగేట్లేనని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ చూపి మండల స్థాయి రెవెన్యూ అధికారుల పనితీరును చక్కదిద్దాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే
- సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎమ్మెల్యే మెఘారెడ్డి
- ప్రజా సంఘాల నాయకులు,అధికారులు



నవతెలంగాణ- వనపర్తి

సావిత్రి బాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జనవరి 3న సావిత్రి బాయి పులే జన్మ దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో సావిత్రి బాయి పులే 194వ జయంతి వేడుకలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలుగా ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టరు తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి , జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు బాల భవన్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతి మండలం నుంచి ఒకరి చొప్పున 15 మంది మహిళా ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ సుజాత, దిశ కమిటీ సభ్యులు శంకర్ నాయక్, కౌన్సిలర్లు యం. ఈ ఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అమోఘమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 జన్మించి, 1897 మార్చి 10 మరణించారని గుర్తు చేశారు. ఆమె జీవితకాలంలో కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

వనపర్తి : తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని, జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ లెవెల్ టిఎల్ఎం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. భారతదేశ మొదటి ఉపాధ్యయురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినిలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అందరూ చదువుతోపాటు ఆటపాటలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు టై బెల్టుల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు మహిళా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని జిల్లా అదనపు కలెక్టర్ సంచి గంగ్వార్ అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. విద్యార్థినులు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకుని చదువుతో పాటు ఇతర అంశాల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య, వనపర్తి జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తి : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కమిటీ హాలులో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను స్థానిక కూలీలు, వాచర్లతో కలిసి శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం అంజనేయులు మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలో సతారా జిల్లా నయా రామ్ గ్రామంలో వెనుకబడి న ఓ పేద కుటుంబంలో జన్మించిందన్నారు. చిన్న వయసులోనే మహాత్మ జ్యోతిరావు పూలే తో వివాహం అయిందన్నారు. చదువురాని సావిత్రిబాయి పూలే కు జ్యోతిరావు పూలే గురువుగా మారి చదువు నేర్పించి నాటి సాటి మహిళలకు మరియు దళిత, గిరిజన, వెనుకబడిన పేద వర్గాలకు చదువు నేర్పించే బాధ్యత తీసుకున్నారని గుర్తు చేశారు. చదువు నేర్పుతున్న క్రమంలో ఆనాటి బ్రాహ్మణ ఇజం సావిత్రిబాయి పూలేను చదువు చెప్పనీయకుండా ఆటంకాలు పరుస్తూ, అవమానాలు చేసినా, వారికి తల వంచకుండా చదువులు నేర్పిన భారతదేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. సమాజంలోని అస్పృశ్యతాలపై, వివక్షపై, వితంతు వివాహాలు సమానత్వం వంటి సామాజిక అంశాలపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, లక్ష్మీ, సునీత, శ్రీనివాసులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మండల పరిషత్ పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలను వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలోని ఉచితంగా పాఠశాలలను ఏర్పాటుచేసి ఎందరినో విద్యాభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లిన సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేంద్ర గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, మోతే రాములు, రంజిత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఉమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన స్వగృహంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, రుగ్మతలు, నిరక్షరాస్యత, పట్ల అవగాహన కలిగి ఉండి, పట్టుదలతో ఆమె చదివి భర్త జ్యోతిరావు పూలే సహకారంతో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిని కొనియాడారు. .ఆయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ ,కురుమూర్తి యాదవ్, జాత్రు నాయక్, నాయక్ ప్రేమ్నాథరెడ్డి ,కౌన్సిలర్ కంచరవి, సూర్యవంశం గిరి, రాము, జోయబ్ హుస్సేన్, నాయకురాళు) సాయి లీలా, కవిత, లక్ష్మణ్ బాబు, శివ ,అఖిల్ తదితరులు ఉన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రం లోని మండల మహిళా సమైక్య కార్యాలయం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, కల్వరాల్ల జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల తో పాటు పలు గ్రామాలలో పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కల్వరాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు కళావతి , హిందీ ఉపాధ్యాయురాలు గీతాంజలి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలత ,సాయిలతల వీపనగండ్ల జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు హేమలత విద్యార్థులు శాలువాతో సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం భాను ప్రకాష్, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు జితేందర్ ,నిరంజన్ , శ్రీనివాసులు బక్కన్న మధుసూదన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుక్క శేఖర్ వీపనగండ్ల జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం ఏపీఎం బిచ్చన్న, మండల సమైక్య కార్యదర్శి చుక్క శ్యామల, సీసీలు మాధవస్వామి, వీరయ్య అకౌంటెంట్ శ్రీలత కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని తూముకుంట గ్రామంలోని తూముకుంట గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్టు బోధిస్తున్న హిందీ సబ్జెక్ట్ కృష్ణవేణి, ప్రాథమిక పాఠశాల విద్యా వాలంటరీ పనిచేస్తున్న నారాయణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మాధవి , పారిజాతం, లక్ష్మి, ల ను గ్రామ సంఘ సేవకులు విద్యావేత్త వావిలాల మదన్ మోహన్ రావు, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి, శ్రీనివాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం హుస్సేన్ జి , శివ రాముడు అర్జున్ నాయక్ , మోహన్ , వెంకటస్వామి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు :ఆత్మకూరు అమరచింత మండల కేంద్రాలలో మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమరచింతలొ శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ పూలమాల వేశారు. అనంతరం శ్యామ్ సుందర్ , వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు,అజయ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్. బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. బుచ్చన్న లు మాట్లాడుతూ. .జ్యోతిరావు పూలేని వివాహమాడిన అనంతరం తన భర్త భార్యకు చదువు నేర్పించి దేశంలో మహిళల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడం తో మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు 1848.లోనే మహారాష్ట్రలో మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేశారని అన్నారు 2014లో ఆమె పేరు పై మొట్టమొదట తపాల బిళ్లను విడుదల చేయడం జరిగింది. మహిళలు వంట గదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ముందుచూపుతో ఆమె మహిళల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు. మంజుల. స్వర్ణ. భాగ్యమ్మ. పవిత్ర. కవిత. చంద్రకళ కుర్మన్న శ్రీను. కృపన్నతదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి జయంతి వేడుకల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మిఠాయిలు పంచుకునే శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు కోర్సుల సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో.. మహిళా ఉపన్యాసకులు లలితమ్మ వీణ, చైతన్య రాణి, పావని, విమల, అనిత గార్లను సన్మానించారు ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి, అధ్యాపకులు విశ్వేశ్వర్, రాఘవేంద్రరావు, జమ్మన్న ,కురుమూర్తి, సునీల్ బాలకృష్ణ గౌడ్, రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : స్త్రీ విద్యకు సావిత్రి భాయి పూలే విశేష కృషి చేశారని కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు,తహశీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శుక్రవారం నాడు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆడపిల్లలకు చదువు,ఆర్థిక స్వావలంబనకు చైతన్యం తెచ్చిన వారిలో సావిత్రి భాయి పూలే అని, ఆమె చేసిన సంఘ సంస్కర్త సేవలను స్మరించుకుందామన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం భర్త సహకారంతో పాఠశాలను ప్రారంభించారని,ఎన్నో ఇబ్బందులు వచ్చినా లక్ష్యాన్ని వీడలేదని గుర్తు చేశారు.మహిళలందరికీ సంపూర్ణ సమాన హక్కులు విద్యతోనే సాధ్యమని నినదించిన సావిత్రి భాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఆర్ఐ రాజేశ్వరి,లైబ్రేరియన్ లక్ష్మన్న, శ్రీనివాసులు,సుజాత,ఆనంద్, బాను,అమీర్, పురుషోత్తం, మాసన్న,భాస్కర్, రాములు,బొక్కలన్న, బుచ్చన్న,శాంతమ్మ, సవరమ్మ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుమ్మడం గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మితమైతున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి తమ పార్టీ అన్ని విధాల కృషి చేస్తుందని ఎమ్మెల్యే మెగారెడ్డి అన్నారు. గ్రామంలోని పలు సమస్యలను ప్రస్తావిస్తూ క్రీడల అభివృద్ధికి క్రీడాకారులకు స్థలం కేటాయించి మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డికి విజ్ఞప్తి చేశారు.అనంతరము వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే మెగా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వనపర్తి,పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు శ్రీనివాస్ గౌడ్ ,ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, రంజిత్ కుమార్, జిల్లెల్ల వెంకట్రాంరెడ్డి, రామ్ రెడ్డి, కావలి కురుమన్న, మహేందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉడిపి హోటల్‌ను ఎమ్మెల్యే ప్రారంభం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నందు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి నందీశ్వర ఉడిపి హెూటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దినదిన అభివృద్ధి చెందుతున్నటువంటి మన వనపర్తిలో ఇలాంటి హెూటల్లు అవసరమని ఆయన అన్నారు.

అందరికీ న్యాయ సేవలు అందించడమే లక్ష్యం

నవతెలంగాణ వనపర్తి

సమాజంలోనే ప్రజలందరికీ మెరుగైన న్యాయ సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.ఆర్.సునీత అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టం దృష్టిలో అందరూ సమానులే అని, అన్ని వర్గాల ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించడం కోసం జిల్లాలో ఏర్పాటు అయినా నూతన ఎం పానల్డ్ పారాలిగల్ వాలంటీర్లకు వివిధ చట్టాలపై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ వర్గాల వారి ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని మాట్లాడుతూ పారాలిగల్ వాలంటీర్ల పథకాలు, న్యాయ సేవలు, న్యాయ సేవాధికార సంస్థ పథకాలు, బాధితుల పరిహార పథకం తదితర అంశాలను గురించి అవగాహన కల్పించారు. చీఫ్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.బాల నాగయ్య, ప్రాథమిక హక్కులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్, ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్, సీనియర్ న్యాయవాది వి .నాగేశ్వర్, రాజ్యాంగం, న్యాయవాది కృష్ణవర్ధన్ రెడ్డి, ఆస్తి హక్కుల గురించి న్యాయవాది రమణ, ఆర్టికల్ 39 (%రా%), సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య, కుటుంబ పరమైన చట్టాల గురించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.శ్రీనివాసచారి, లేబర్ ఆక్ట్ గురించి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులైన జి.ఉత్తరయ్య, ఎం.శ్రీదేవి, ఎం .రఘు వివిధ చట్టాలపై మాట్లాడి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, పారా లీగల్ వాలంటీర్లు డి ఎం హెచ్ ఓ ఆఫీసుకు సంబంధించిన ఆశా వర్కర్లు సిబ్బంది, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్‌లు పెన్నులు పంపిణీ.

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు శుక్రవారం ఓ టీవీ ఛానల్ రిపోర్టర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, చెందిన వివిధ పార్టీల కు చెందిన నాయకులు, పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

నవ తెలంగాణ- వీపనగండ్ల.

విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వరాళ్ల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు వెంకటరాజయ్య, గఫర్ అన్నారు మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మహబూబ్ నగర్ లో ఉన్న వాగ్దేవి జూనియర్ కళాశాల నిర్వాహకులు జ్యోతి నందన్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను పంపిణీ చేయగా వాటిని గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు వెంకట రాజయ్య, గఫర్ పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన నిర్వాహకులకు సహకారం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల హై స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్య నేర్చుకొనుటకు గాను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డిని అడగగా ఇట్టి విషయాన్ని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రోత్సలంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాఠశాలకు ఐదు కంప్యూటర్లను అందజేశారు. కార్యక్రమంలో పలుస రమేష్ గౌడ్, గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్, గంధం పరంజ్యోతి, కంచరవి, ఇమ్రాన్, సూర్యవంశం గిరి, ఏకేపాషా, మునికుమార్,అఖిలంధర్ పాఠశాల ఉపాధ్యాయులు కవిరాజు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప మహా పడి పూజలో ఎమ్మెల్యే..

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు 32వ మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులే ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతిఒక్కరు పాటించాలి

• మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనూప్ రెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రోడ్డు భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనుప్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సీవీ.రామన్ పాఠశాలలో 36వ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, 18 ఏళ్ల దాటిన వారు మాత్రమే వాహనం నడవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన ఉత్సవాలకు శివ కుమార్ ఎంపిక



నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ ఢిల్లీలో జరిగే 2025 జాతీయ యువజన ఉత్సవానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 12 వరకు ఢిల్లీలోని భారత మండపంలో జరిగే వికసిత భారత యంగ్ లీడర్స్ డైలాగ్ జాతీయ యువజన ఉత్సవాల్లో కోర్ వాలంటీర్‌గా ఎంపికైనట్టు ఉత్తరం ద్వారా నెహ్రూ యువ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్థిక సెతి సమాచారం తెలిపారు. 3 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాంటి గొప్ప అవకాశం రావడం పట్ల శివ కుమార్‌ను పలువురు అభినందించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన నక్క బాలయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్ భార్య అన్నమ్మ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించారు. వారి వెంట గ్రామస్తులు వున్నారు.

780 కేజీల నల్లబెల్లం పట్టివేత



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని జేపీ నగర్ తండా, భగత్ సింగ్ తాండా, రాంనగర్ తండాలలో ఎక్సైజ్ సిబ్బంది జరిపిన దాడులలో 780 కిలోల నల్లబెల్లం, 10 లీటర్ల నాటు ఇస్తారా స్వాధీనం చేసుకొని రెండువందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై వివేక్, సిబ్బంది నార్య, రమేష్, భీమమ్మ, పరుష రాముడు తదితరులు దాడులు చేసి నల్లబల్లంతో పాటు నాటసార స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా నాటుసారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా సారా తయారీ చేసినట్లు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.

భూ సమస్యలపై కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నారాయణరావు గ్రామంలో నెలకొన్న పలు భూ సమస్యలపై నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వీరి వెంట గ్రామానికి చెందిన ఆరేపల్లి అర్జున్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గుండెపోటుతో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల కేంద్రానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ భష్మముని శీను(38) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే ఎల్లన్న గ్రామానికి చెందిన శీను ఇంట్లో అకస్మాత్తుగా పడిపోవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని గ్రహించి కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు ప్రణాపాయ స్థితిలో ఉన్న శ్రీనుకు వైద్య సేవలు చేస్తుండగా శ్రీను మృతి చెందినట్లు నిర్ధారించారు. శ్రీను అకస్మాత్తుగా మృతి చెందడంతో శ్రీను భార్య మంజుల, కూతురు హాసిని, కొడుకు అక్షయ్ కుమార్‌ల మనోవేదన వర్ణనాతీతమైంది.

కేటీఆర్‌ను కలిసిన జంగిలి యాదగిరి



నవతెలంగాణ-వెల్దండ

మండల బీఆర్ఎస్ యువ జన విభాగం అధ్యక్షుడు జంగిలి యాదగిరి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కలిసి శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసన్నం, పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్న ప్రాసన్న, జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు డి.చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శైశవ దశ నుంచి చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల ప్రభుత్వం నుంచి చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు విద్యా ప్రారంభం జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి శ్రీజకు అన్న ప్రాసన్న, చిన్నారులు రామలక్ష్మణులకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు స్వాతి, కుమార్, మహేష్ రత్నాలు, సోనీ, లక్ష్మమ్మ అఖిల తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వర్

నవతెలంగాణ-కొల్లాపూర్

రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల, పెంచిన రేట్లను అమలు, చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డీ.ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికులు పోరాటాలు చేసిన సందర్భంగా బోనస్ రూ.6,500 నుంచి రూ.7500లకు పెంచి ఇస్తామని, నూతన రేట్ల అమలు తదితర అనేక హామీలను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. హామీ ఇచ్చి మూడు నెలలు పూర్తయిన ఇప్పటి వరకు కనీసం జీవో విడుదల చేయలేదని విమర్శించారు. కార్మికులు చిందించిన చెమట ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టంగా నడుస్తుందని అటువంటి వారికి న్యాయం చేయాల్సింది పోయి వారిని ఇంకా శ్రమ దోపిడి గురి చేయడం సరైంది కాదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గాన్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ వారి కుటుంబాలను రోడ్ల పైకి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల విలువైన ప్రజా ధాన్యాన్ని వృధా చేస్తున్న పాలకులు ఉత్పత్తి మూలమైన శ్రామికులను మరవడం బాధాకరమన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై స్టాక్ పాయింట్ అధ్యక్షుడు బురాన్, కురుమయ్య గోపాల్, స్వామి,రాజు, లక్ష్మణ్, మైబు, రామదాసు, లింగస్వామి, మల్లేష్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


కొల్లాపూర్‌లో..


బిజినేపల్లిలో..

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి, పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పొదిల రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలోసివిల్ సప్లై కార్మికులు సుదర్శన్ చంద్రయ్య శ్రీశైలం వెంకటయ్య నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : గోదాం హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సివిల్ సప్లై గోదాం వద్ద కొనసాగుతున్న సమ్మెకు శుక్రవారం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, సివిల్ సప్లై గోదాం హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, కల్వకుర్తి గోదాం హమాలి సంఘం నాయకులు యాదయ్య, పర్వతాలు, నరేష్, కృష్ణ, జంగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

బిజినేపల్లి : ప్రభుత్వం సివిల్ సప్లై గోదాంలో సంవత్సరాల తరబడి హమాలీలుగా పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని కార్మికులు గోదాం ముందు నిరసన సమ్మె చేపట్టారు. మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ముందు శుక్రవారం మూడవ రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలో భాగంగా వంటవార్పు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హమాలీలు ఎడ్ల శ్రీశైలం. నాగపురి శంకరయ్య, వేముల సాయిలు, ఇండ్ల కృష్ణయ్య మండల మహేష్, శంకర్, శివ, శ్యామలమ్మ, తదితరులు ఉన్నారు.

నేటి తరాలకు సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. శుక్రవారం పట్టణంలో సావిత్రిబాయి 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పొదిలి లక్ష్మి, శశికళ, జిల్లా ఉపాధ్యక్షులు అమ్మ గళ్ళ సత్యనారాయణ, ఎస్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు కుర్మయ్య, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్, తెలంగాణ ఉద్యమకారుల నాయకులు, జిల్లా నాయకులు శ్రీనివాసులు, లింగం గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం బీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్, బీసీ విద్యార్థి నాయకుడు భరత్ యాదవ్, బీఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ దేవిక, కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొల్లాపూర్‌లో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్.ఉదయకుమార్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.వెంకటయ్య, ఎం.కురునుయ్య, సోఫిపాష, శివుడు, కేశవులు, మహదేవుడు, బాలు, అనిత, మౌనిక, విష్ణు, బాలరాజు, బోధనేతర సిబ్బంది వనజ కుమారి, తిరుపతయ్య, బాలయ్య, మల్లికార్జున, బాష, విష్ణు, వెంకటస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : సావిత్రిబాయి పూలే జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని మండల విద్యాధికారి సి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయిపూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయలకు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సైదులు, సీనియర్ అధ్యాపకులు శేఖర్, శోభారాణి, శైలజ, అనిత, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, లైబ్రేరియన్ సయ్యద్, అధ్యాపకులు భార్గవి, శ్రీను, మల్లేష్, కృష్ణ, సత్యం, రమేష్


కొల్లాపూర్ రూరల్‌లో..

విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : స్త్రీ జాతి ఉద్ధరణ కోసం సావిత్రి బాయి పూలే ఎంతో కృషి చేశారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు అన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, ఆంజనేయులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సబ్ ప్లాన్ సాధన సమితి తాలూకా అధ్యక్షులు రాజేందర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.సురేష్, ప్రిన్సిపాల్ ఎండి.రఫీ, రామకృష్ణ, ఉపాధ్యాయులు నాగరాజు, భార్గవి, శిరీష, మెహరాజ్, స్వప్న, హైమావతి, రహీన్, సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బీసీ చైతన్య మండల కమిటీ సభ అధ్యక్షత వేముల సత్యశిలా సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళలు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంగి విజయ్, ఉస్మానియా యూనివర్ సిటీ నాయకులు డాక్టర్ మనోహర్, శ్రీనివాస్ గౌడ్, గంగనామోని తిరుపతయ్య,తుమ్మల అల్లోజీ రాజేందర్ గౌడ్, వెంకటస్వామి, మహేందర్, మాలమహానాడు నాయకులు వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ గంగనమోని కిరణ్, రాములు, భగవంతుగౌడ్, కల్మర్ చిన్నయ్య సాగర్, సగర సంఘం మండల అధ్యక్షులు రాజేష్ సాగర్, రామన్ గౌడ్, మల్లేష్, శిరీష, నిరంజన్ యాదవ్, వెంకటస్వామి, ఈశ్వర్, పాషా, రాము, వివిధ గ్రామాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో దళిత బహుజన


తెలకపల్లిలో..

రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు అవంతి శంకర్, రాజేందర్ గౌడ్, గంగనమోని తిరుపతయ్య, బీసీ చైతన్య వేదిక నాయకులు సత్యశీల సాగర్, బంగారి పర్వతాలు, అప్పాల మనోహర్, ఊర్కొండ రఘుబాబు, భగవంత్ గౌడ్, వెంకటస్వామి, వంగ రామన్ గౌడ్, అల్లోజీ, చిన్నయ్య బత్తుల వెంకటేష్, గోవిందు రామకృష్ణ, రేమొద్దుల రమేష్, నరేందర్ గౌడ్, దామోదర్ గౌడ్, బాలపీరు, శ్రీనివాసులు, శ్రీశైలం, బాలస్వామి నరసింహ, చిరంజీవి ఉన్నారు. అలాగే మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బయ్య, సుధారాణి, ఆనంద్, హైమావతి, రాజా, రాణి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గంగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నీ మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి ప్రజా వాగ్దేవికారుడు రాజారాం ప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీధర్, రత్నశేఖర్, రాజప్ప, అశోక్ కుమార్, కొములయ్య, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, మహిళా టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణ, మహిళా విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని స్థానిక తహసిల్దార్ జే.కే. మోహన్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలోని మీటింగ్ హాల్లో దళిత ఇజం కమిటీ అధ్యక్షులు సొట శేఖర్, ఉపాధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులను పాఠశాల ఉపాధ్యాయులను కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, రాజమౌళి, గాదరి చంద్రశేఖర్, కృష్ణయ్య సురేందర్ రెడ్డి, కడ్తాల రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మత్స్యకారుల సంఘం, పలు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షులు గడ్డికోపుల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య మాజీ సర్పంచులు వి.సత్యం, చిందు వెంకటస్వామి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తగిలి వెంకటస్వామి, బీఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా కన్వీనర్ సల్వాది వెంకటయ్య, పూలే, అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, గడ్డం మల్లికార్జున్, ఆదిరాల మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్,


బల్మూరులో..

పుట్ట ఆంజనేయులు, వెంకటస్వామి పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, నాయకులు స్వామి, మీదింటి సురేందర్, శివ, అయూబ్ ఖాన్, కాళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఐద్వా, కేవీపీఎస్, సీఐటీయూ, యూటీఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం యూటీఎఫ్ సంఘ నాయకులు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఆదిలక్ష్మి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు నారాయణ, యూటీఎఫ్ అధ్యక్షులు తూర్పు కుమారస్వామి, జనరల సెక్రటరీ జి.ఆంజనేయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులరాలు చిట్టెమ్మ ఆశా కార్యకర్తల నాయకురాలు శివలీల, వెంకటమ్మ ప్రసన్న చెన్నమ్మ కేవీపీఎస్ నాయకులు తిమ్మస్వామి, కురుమయ్య, కురువమ్మ, దేవమ్మ, చెన్నమ్మ, తొండ లక్ష్మయ్య పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని మాడల్ పాఠశాలలో, మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్, మోడల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అఖిల్, మల్లేష్, రాజు, ఉపాధ్యాయులు భాస్కర్, సుమన్, రీనా, అనీష, రాణి దేవి, ప్రియ, గీతు చంద్రన్, అరుణ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ ఎంపీటీసీ లింగం, కాషారపు వెంకటయ్య, సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య, బయ్యా మల్లయ్య, రంగరాత్రి శ్రీశైలం, చెన్నయ్య, నాయకులు శ్రీను, కడురాం తదితరులు ఉన్నారు.


తిమ్మాజిపేటలో..


కల్వకుర్తిలో..


పెంట్లవెల్లిలో..


కోడేరులో..


బిజినేపల్లిలో..


వెల్దండలో..


పెద్దకొత్తపల్లిలో..

బీసీలపై చిన్న చూపు ఏలా..?

• ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్
• వలసవాదుల పెత్తనం తగదు



నవతెలంగాణ-ఊరుకొండ

పార్టీ యొక్క పటిష్టమైన నియమ నిబంధనలు, సిద్ధాంతాలు ప్రక్కన పెట్టి బీసీలను చిన్నచూపు చూస్తూ.. వర్గాలను ప్రోత్సహిస్తున్న మహబూబ్‌నగర్ ప్రస్తుత కమిటీ జడ్చర్ల అసెంబ్లీలో అదేతీరు కొనసాగుతుందని.. పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడి పని చేసిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను అధిష్టానం గుర్తించి కలుపుకుపోవాలని ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలోగల ఆయన స్వగృహంలో మాట్లాడుతూ ఉమ్మడి మిడ్జిల్ మండలంలో కూడా పార్టీని కష్టకాలంలో ఎన్నో ఏళ్లుగా నడిపించు కుంటూ వచ్చిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను పక్కనపెట్టి పట్టించుకోకుండా తమ స్వార్థ ప్రయోజనాల కొరకు వర్గాలను తయారుచేసి వర్గాలను ప్రోత్సహిస్తూ వస్తున్న వలసవాదులను గుర్తించి పార్టీ ఉనికిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కష్టనష్టాలకు ఓర్చి ఏళ్లతరబడి పార్టీని ముందుకు నడిపించిన సీనియర్ కార్యకర్తలను ప్రతినిత్యం అవమానించడమే వారి లక్ష్యంగా పెట్టుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పార్టీ సూచించిన కార్యక్రమాలు చేపడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ.. ప్రజా ఉద్యమాలు చేస్తున్న సీనియర్లను పక్కన పెట్టి శుక్రవారం ఊరుకొండ మండలానికి మండల అధ్యక్ష కమిటీ ఎన్నికకు సీనియర్లకు సమాచారం ఇవ్వకుండా, సీనియర్ల అభిప్రాయాలు తీసుకోకుండా మండల అధ్యక్ష కమిటీ ఎన్నికకు రిపోర్టు తీసుకెళ్లిన జిల్లా కమిటీపై కమిటీ తీరుపై అధిష్టానం దృష్టి సాధించాలని వేడుకున్నారు. ఊరుకొండ మండ లంలో వలసవాదులు బీసీలపై చిన్నచూపు చూడ కుండా చూడాల్సిన బాధ్యత అధిష్టానంపై ఉందని అభిప్రా యం వ్యక్తం చేశారు. ఇకముందు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను గుర్తించి వారి వారి అభిప్రాయాలు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి ఉత్సవం



నవతెలంగాణ-బిజినపల్లి

మండల కేంద్రంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక ఇరుముడి మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప మాలధారణ స్వాములను ఉద్దేశించి మాట్లాడుతూ 45 రోజుల పాటు మాల ధరించి నిష్టతో ఏకాగ్రత అయ్యప్ప నామస్మరణ చేపట్టిన మీరంతా అయ్యప్ప స్వరూపులేనని కొనియాడారు. ప్రశాంతంగా స్వామిని దర్శించుకొని క్షేమంగా రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలో దాతలు పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్, సుధా పరిమళ దంపతులు చేపట్టిన అన్నదాన వితరణలో భక్తులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు మిద్దె రాములు, వెంకటస్వామి, అమృత్ రెడ్డి, కత్తె ఈశ్వర్, కృష్ణారెడ్డి, హరీష్ రెడ్డి, తిరుపతయ్య, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రోటోకాల్‌పై అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ - నారాయణపేట

ఈ నెల 3, 4 తేదీలలో రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి ఇన్స్పైర్ , విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 కార్యక్రమానికి జిల్లా ఎమ్మెల్యే లను ఆహ్వానించకుండ, ప్రోటోకాల్‌కు విరుద్ధంగా స్టేజ్‌పై ఏర్పాటు చేసిన బ్యానర్లపై ముఖ్యమంత్రి, జిల్లా ఎమ్మెల్యేల ఫోటోలు ముద్రించకుండ అవమానపర్చిన నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి, విద్య శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సలీం శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ షాలెమ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండీ సలీం మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖ అధికారి ప్రోట్కోల్ పాటించకుండా ప్రజా ప్రతినిధులను అవమానించడం జరిగిందని పేర్కొన్నారు. మన జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహిస్తున్న విద్యా శాఖ అలాంటి ముఖ్యమంత్రి ఫోటోను స్టేజి బ్యానర్లలో వేయకుండ అవమానించరన్నారు. గత నెలలోనే ఇది వరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని తిరిగి ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్న కార్యక్రమంపై జిల్లా ఎమ్మెల్యేలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఒక పక్క జిల్లాలో అందరికీ విద్య అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు పట్టుదలగా విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే, జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని, జిల్లాకు చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లాలో చాలమంది ఉపాధ్యాయులు ప్రవేట్ పాఠశాలలు, ఫైనాన్స్ లు, చిట్టీలు నడుపుతూ పాఠశాలలకు డుమ్మాలు కొడుతున్నట్లు తమ దగ్గర సమాచారం ఉందని ఆరోపించారు. త్వరలో ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రిని కలిసి పేట జిల్లా విద్యా శాఖలో జరుగుతున్న తతంగాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా మన్నారు. కలెక్టర్ ప్రత్యేకంగా విద్యా శాఖ పై పూర్తి స్థాయిలో ద్రుష్టి సారించి, విద్యాశాఖను గాడిలో పెట్టాలని ఉంటే ప్రోటోకాల్ పాటించకుండా అవమాన పరిచిన బాధ్యులపై పూర్తి విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మారుతి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - ధన్వాడ

కొలిచిన వారి కొంగుబంగారమై విరజిల్లుతున్న లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను దేవాలయ అధ్యక్షులు డాక్టర్ రాంబాబు, ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తామని హామీనిచ్చిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పట్టణం లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయ కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కన్న జగదీష్, సహా కార్యదర్శి ఆర్.భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బీ.రాంరెడ్డి పూజారి సోమశేఖరస్వామి, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈ నెల 9న డిమాండ్ డే జరపండి

- ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.ప్రభాకర్



నవతెలంగాణ - నారాయణపేట

జనవరి 9, 2025న డిమాండ్ డే గా జరపాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.ప్రభాకర్ అన్నారు.

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో శుక్రవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు భగవంతు అధ్యక్షత వహించారు. ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ మంత్రిత్వ శాఖ తన బడ్జెట్ కేటాయింపులను 2014 -15 నుంచి 2024 -2025 వరకు ఐదు ఇంతలు పెంచిందని, మోడీ పాలన కూడా పేర్కొందన్నారు. గ్రౌండ్ రియాలిటీ ఏమిటి? రైతుల జీవిత అనుభవాలు ఏమిటి? వ్యవసాయ కూలీలు, అసంఘటిత, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు ఐదు రెట్లు పెరిగాయా ? లేదని, 2014 నుంచి వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ప్రతి సంవత్సరం 1'3 శాతం తగ్గాయన్నారు. జనవరి 9న డిమాండ్స్ డే కార్యక్రమంకి సంబంధించిన వాల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ.రాము, రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్ రాంచందర్, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి బి. యాదగిరి, రాజన్న, వెంకటయ్య కొండారెడ్డి,నర్సింలు, వెంకట్ రెడ్డి, చిన్నారెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ - నారాయణపేట

2025 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఈ నూతన సంవత్సరం అందరు సరి కొత్త లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని అధిగమించాలని అన్నారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

చైర్‌పర్సన్‌కు సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్ వ్యవసాయ మార్కెట్ నెహ్రూ గంజ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్‌గా నియమితులైన గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఊట్కూర్ మండల నాయకులు వెంకటేష్‌గౌడ్ , ఆంజనేయులు, నరసింహ , విష్ణుమూర్తి గౌడ్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో మార్కెట్ యార్డ్ కమిటీని డైరెక్టర్‌గా ఎన్నికైన వారిని కరాటే మాస్టర్స్ , కరాటే విద్యార్థులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా నన్ను డైరెక్టర్గా ఎన్నుకున్నందుకు మక్తల్ శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ శ్రీహరికి, మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డికి కరెక్ట్ మాస్టర్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. మక్తల్ డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థా పకులు సలాం బిన్ ఉమర్‌కి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మక్తల్ కరాటే మెయిన్ క్లాస్ నందు వారికి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే క్లబ్ చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కే. అంజన్న ప్రసాద్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్‌బాల్ పోటీలకు గిరిజన విద్యార్థులు



నవతెలంగాణ - ధన్వాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ 2024 లో భాగంగా 31/ 12/ 2024 నుంచి 2/ 1/2025వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ముఖ్య క్రీడా మైదానంలో జరిగిన పురుషుల మహిళల రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 26 జట్టు పాల్గొనగా పురుషుల విభాగంలో నారా యణపేట జిల్లా జట్టుకు కాంక్ష పథకం మూడో బహుమతి దక్కింది. ఈ పోటీలలో స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులం చదువుతున్న కిషన్, గణేష్ ,శివకుమార్, మహేష్, సతీష్, శ్రీను, గోపిలు నారాయణపేట జిల్లా జట్టు తరపున పాల్గొని ఈ విజయంలో కీలక భూమిక ప్రదర్శించారని ప్రిన్సిపాల్ రాజారాం పిడి కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ ,ఆంజనేయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- భూత్పూర్ ప్రజల ఆకాంక్షన నెరవేరుస్తాం
- ఆబ్కారీ,పర్యాటకశాఖ మంత్రి జూపలి





నవతెలంగాణ - మక్తల్

ప్రజల సంక్షేమమే లక్ష్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం మక్తల్ మండలం భూత్పూర్ ముంపు బాధిత గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుందని ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మక్తల్ మండలంలోనిభూత్పూర్ ముంపు గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలో ఇల్లిలు తిరిగి గ్రామస్తులు పడుతున్న కష్టాలు, ఇబ్బందులను చూసి చలించిపోయారు. ముంపు గ్రామంలో ప్రజల దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, ఇళ్ళల్లో పా ములు, తేళ్ల, ఊరి మధ్య బావిలో మొసలి ఉన్నా.. ప్రాణాపాయ స్థితిలో గ్రామస్తులు దినదిన గండంగా బతుకుతున్నారని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తాను 24 సంవత్సరాలుగా రాజకీయాలలో రాజకీయాలలో ఉన్నానని, కానీ ఇంతటి హృదయ విషాదకర వాతావరణం కలిగిన గ్రామాన్ని ఎక్కడ చూడలేదన్నారు. 20 ఏళ్లుగా ఇలాంటి దుర్భర స్థితిలో జీవనం సాగిస్తున్న గ్రామస్తుల ఓపికకు దండం పెడుతున్నానన్నారు. ఈ పరిస్థితి నుంచి తక్షణమే బయటపడాల్సిన అవసరం ఉందని, మన జిల్లా నాయకుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని, రాష్ట్రంలో దేశంలో ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం తమదన్నారు. ప్రజల బాధలు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌తో భూత్పూర్ ముంపు గ్రామం గురించి మాట్లాడానని మంత్రి తెలిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి ఒక కుటుంబానికి 200 గజాలకు తగ్గకుండా 30 ఫీట్ల రోడ్డుతో కలిపి ఎన్ని ఎకరాల స్థలం అవసరమో గుర్తించి వెంటనే భూసేకరణ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ తో చర్చించి ఈ వారంలోనే భూత్పూర్ ముంపు గ్రామంపై సమీక్ష చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. భూత్పూర్ ముంపు గ్రామ ప్రజల విషయంలో తాము పట్టు వదలని విక్రమార్కుడిలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల పాటు తమకు పనిచేసే సమయం దొరకలేదని, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు, రెండు పర్యాయాలు అసెంబ్లీ సమావేశాలు కొనసాగడంతో సమయం దొరకలేదని తెలిపారు. భూత్పూర్ ముంపు గ్రామ ప్రజల సమస్య పరిష్కారం విషయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎంతో తపనతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో సన్నిహితంగా ఉంటారని మంత్రి తెలిపారు. కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలు తెలపలేని పరిస్థితి ఉందని, ఇక్కడంతా అశుభమే కనిపిస్తోందని, ఈ కొత్త సంవత్సరంలో మీ కష్టాలు తీరుతాయని, మరోసారి గ్రామానికి వచ్చి శుభాకాంక్షలు చెబుతానని, మీ కష్టాలు ఈ కొత్త సంవత్సరంలో తీరాలని మంత్రి ఆకాంక్షించారు. కాగా అంతకుముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ముంపు గ్రామాన్ని చూడడానికి ఏ మంత్రి రాలేదని, తొలిసారిగా మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చారని, ఇక్కడి ప్రజల జీవన దుస్థితిని చూసిన ఆయనకు కళ్ళల్లో నీళ్ళు తిరిగే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాను ఈ ఎన్ సీ లో మాట్లాడితే మంత్రి నిజమా అని అడిగారని, కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా గ్రామంలో తిరిగిన మంత్రి కి ప్రజల పరిస్థితి అర్థమైందని తెలిపారు. 120 జీవో పెండింగ్ పడిందని, ఇది వరకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కూడా ఈ ముంపు గ్రామాన్ని చూపించడం జరిగిందన్నారు. వార్ ఫుట్టింగ్ తో గ్రామాన్ని గట్టెక్కించాలని మంత్రిని కోరారు. మంత్రి వెంట ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేరడగం గ్రామస్తులు నిరాశ చేందొద్దు..

మహబూబ్‌నగర్ డెస్క్ : మాగనూరు మండలం నేరడగం గ్రామస్తులు నిరాశ చెందవద్దు అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.తొందరలోనే గ్రామంలోని అన్ని కుటుంబాలకు 200 గజాల ఇళ్ల ప్లాట్లు ఇప్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. శనివారం మక్తల్ మండలంలోని ముంపు గ్రామమైన భూత్పూర్, మాగనూరు మండలం నేరడగం గ్రామాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి పరిశీలించారు. నేరడగం గ్రామానికి వచ్చిన మంత్రి గ్రామంలో కూలిపోయిన ఇంటిని చూశారు. నేరడగం కు వస్తుంటే రహదారి కూడా భయంకరంగా ఉందని చెప్పారు. గత పదేళ్లుగా ఎక్కడి గొంగడి అక్కడే అన్న విధంగా ఉందని, ముంపు గ్రామ వాసులకు ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అందరూ కలిసి నివాసానికి అనువైన స్థలాన్ని గుర్తించి ఎమ్మెల్యేకు చెబితే ఆయన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌తో మాట్లాడి లెక్క ప్రకారం నోటిఫికేషన్ ఇప్పించి అందరికీ అనుగుణంగా మొట్టమొదట ప్లాట్లు ఫైనలైజ్ చేస్తామన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం స్థలల కేటాయింపు జరుగుతుందని, గ్రామస్తులు ఎవరూ ఆందోళన చెందవద్దనిగ్రామస్తులకు ఈ సందర్భంగా మంత్రి ధైర్యం చెప్పారు. అంతకుముందు మంత్రి ఎమ్మెల్యేతో కలిసి సంగం బండ జలాశయాన్ని సందర్శించారు. జలాశయ గేట్లను పరిశీలించారు. తుప్పు పట్టిన జలాశయ గేట్లకు మరమ్మతులుచేసి, పెయింట్ వేయాలని, మాన్యువల్ గా కాకుండా ఆటోమెటిగ్‌గా గేట్లు ఎత్తేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే భూత్పూరు, నేరేడుగం ముంపు గ్రామాల ప్రజలకు 200 గజాల ఇండ్ల తలాల పంపిణీ సంబంధించి భూసే కరణకు నోటిఫికేషన్ జారీ చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఫోన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సీ. అశోక్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ కెల్లారెడ్డి , ఆర్ విద్యాసాగర్ ,వాటి మల్లేష్ , గొల్ల శంకరప్ప , గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నోబెల్ స్థాయికి ఎదగాలి : డీఈవో



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు గ్రామీణ స్థాయి నుంచి నోబెల్ బహుమతుల స్థాయికి ఎదగాలని డీఈవో గోవింద రాజులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ శాస్త్రీయ పరిజ్ఞానం అనేది ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. పాఠశాలలో విద్యనభ్యసించే చిన్నారులకు మెదడుకు మేత లాంటిదని పేర్కొన్నారు. నేటి సమాజంలో శాస్త్రీయ పరిజ్ఞానం చాలా అవసరం అన్నారు. విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ పరిజ్ఞానం లో మెలకువలను నేర్చుకోవడం వలన ఉన్నత విద్యలో ఉపయోగపడుతుందని సూచించారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేయడం వల్ల భావి భారత శాస్త్రవేత్తలను తయారు చేయడానికి అవకాశం ఉందన్నారు. రాబోయే రోజులలో నోబెల్ బహుమతిని గెలుచుకునే దిశగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. కొత్త కొత్త విషయాలు కనుక్కోవడం శాస్త్రీయ పరిజ్ఞానం వలన సాధ్యమవుతుందన్నారు. విద్యార్థి దశ నుండే వైజ్ఞానిక పరిజ్ఞానమలో విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సైన్స్ ద్వారా జీవితంలో చాలా విషయాలు నేర్చుకుంటారని పేర్కొన్నారు. కష్టపడి రాబోయే కాలంలో సైంటిస్టులుగా ఎదగాలని సూచించారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని హితవు పలికారు. ప్రతి విషయాన్ని కూడా శ్రద్ధగా విని నిష్ణాతులుగా తయారు కావాలన్నారు. గురువులను గౌరవించాలని గురువుల నుంచి మంచిని స్వీకరించి ఉన్నతంగా ఎదగాలన్నారు.అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రి బాయి పూలే, సివి రామన్, సరస్వతి దేవి చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్డీఏ పీడీ మొగులప్ప, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, మున్సిపల్ చైర్ పర్సన్, కాంగ్రెస్ నాయకులు బండి వేణుగోపాల్, మధుసూదన్ రెడ్డి, కోట్ల రవీందర్ రెడ్డి, సలీష్ గౌడ్, ఏఎమ్ఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్రకుమార్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణ రెడ్డి, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- తహసీల్దార్ చింతా రవి


ఊట్కూర్‌లో..

నవ తెలంగాణ - ఊట్కూర్

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ చింతా రవి , జోగిని వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హాజమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సావిత్రీ బాయి పులే జయంతిని మహిళా ఉపాధ్యా దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరం అన్నారు. పతి విద్యార్థి చదువుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సావిత్రి బాయి పులే ఆశయాలను ఆచరణలో పెట్టడానికి కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాలలో ని మహిళా అధ్యాపకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సి పాల్ సత్యనారాయణ, అధ్యాపకులు బసయ్య, శ్రీని వాస్ , కల్పన, మంజు నాథ్ , రాణి , సౌజన్య , చరిత తో పాటు సామాజిక కార్యకర్త కే. నారాయణ పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మహిళా అభ్యుదయవాది మొట్ట మొదటి జాతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి ని పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో ఆమె చిత్ర పటానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. బీఆర్ ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జుట్ల చిన్న హన్మంత్ , అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.పూణేలో బాలికల పాఠశాల నెలకొల్పడం నేటి బాలికల విద్య సంస్థలకు జీవం పోసినట్లు అయ్యిందని బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి ని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారిక ప్రకటన చేయడం హర్షించ దగ్గ విషయం అని సారాయి హనుమంతు అన్నారు. సాయిలు మేస్త్రీ బిల్డర్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జుట్ల సాగర్, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ధన్వాడ

మహిళల విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే జయంతిని ధన్వాడ మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాభివృద్ధి సంఘం అధ్యక్షులు నీరటి. రాఘవేందర్ నాయుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జడల బాల్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నీరటి నరసింహులు నాయుడు ముదిరాజ్ , నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోనీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , రాజు కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు, సంద బాల నర్సన్న మత్స్య శాఖ ధన్వాడ ఉపాధ్యక్షులు, మాణిక్యాల శివరాములు మాజీ వార్డ్ నెంబర్ వై వెంకటేష్ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు, గుర్రం రాజు, బీఎస్పీ నాయకులు, నాయకు కురువ నవీన్ బీఆర్ఎస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయినీలు, సంధ్యారాణి, తులసమ్మ ,శ్రావణి, అంజయ్య, గువ్వలపల్లి కురుమన్న నీలప్ప, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.


ధన్వాడలో..


మక్తల్‌లో..

తల్లితండ్రులు తలెత్తుకునేలా ప్రవర్తించాలి

- ఐజి సత్యనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నూతనంగా పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక అయి పోలీస్ విధులలోకి వచ్చే సిబ్బంది వారి తల్లీ దండ్రులు గ్రామాలలో తల్లెత్తుకొని జీవిస్తూ గర్వపడేలా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ పోలీస్ సిబ్బంది జీవన విధానం ఉండాలనీ మల్టీజోన్ - II ఐజీ వి.సత్యనారాయణ నూతన పోలీస్ సిబ్బందికి సూచించారు. నిజామాబాద్, ములుగు, హైదరాబాదు జిల్లాలకు చెందిన టీజీఎస్పీ రిక్రూట్ కానిస్టేబుల్స్ శుక్రవారం ఎర్రవల్లి లోని 10వ బెటాలియన్‌లో 9 నెలల శిక్షణ అనంతరం కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పాసింగ్ ఔట్ పరెడ్ నిర్వహించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి మల్టిజోన్ - II ఐజీ, ఎస్పీ టీ.శ్రీనివాస రావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్టిజోన్ - II ఐజీ మాట్లాడుతూ పోటీ పరీక్షలలో లక్షల మంది తో పోటీ పడి నూతనంగా ఎన్నికై 9 నెలల కఠోర శిక్షణను పూర్తి చేసుకొని ములుగు, హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 522 మంది కన్నుల పండుగాలా జరుగుతున్న దిక్షింత్ పరేడ్ కు తాను రావడం ఎంతో ఆనందంగా ఉందని, వారంత నేటి నుంచి పోలీస్ కుటుంబ విధులలోకి వస్తున్నందున శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో ఏ విభాగం చిన్న పెద్దా అనే తేడా ఉండదని దేని విలువ దానికే ఉంటుందనీ, అందరూ ప్రజలకు సేవ చేసేందుకే నని గుర్తించాలని అన్నారు. 10వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.సాంబయ్య మాట్లాడుతూ 9 నెలలు గా అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించి అవుట్ డోర్, ఇన్ డోర్, ఫైరింగ్ లలో ఉత్తమ శిక్షణ ఇవ్వడం జరిగిందని, అందుకు అర్. ఐ లు, అర్. ఎస్సై లు, శిక్షణ ఇచ్చే కానిస్టేబుల్స్ ఎంతో శ్రమించారని అన్నారు. రిక్రూట్మెంట్ కుటుంబ సభ్యుల సమక్షంలో 522 మంది తో నిర్వహించిన దీక్షింత్ పరేడ్ కన్నుల పండుగల జరిగిందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి. పరేడ్ కమాండర్, అవుట్ డోర్, ఇన్ డోర్, ఫైరింగ్, ఆల్ రౌండర్ లకు, శిక్షణ అందించిన అధికారులకు ఐ జీ, ఎస్పీ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, పాణి, ఆర్ఐ, ఆర్ఎస్ఐ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ ప్రోగ్రామ్స్ టార్గెట్లను పూర్తి చేయాలి

- డీఎంహెచ్వో డాక్టర్ ఎస్ కే సిద్దప్ప

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నెలవారి సమావేశానికి హాజరై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సిద్ధప్ప పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సంవత్సరంలో అందరూ చక్కగా పనిచేశారని.. ఈ సంవత్సరం కూడా అన్ని ప్రోగ్రాంలో హెల్త్ ప్రోగ్రాంలలో మీకు ఇచ్చిన నెల టార్గెట్లను పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలని. జిల్లాకు మంచి పేరు తేవాలని. తెలిపారు..ముఖ్యంగా ప్రతి పీహెచ్సీలో టార్గెట్లను ఏర్పాటు చేసుకొని నార్మల్ డెలివరీలు సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అబ్నార్మల్ ఉన్న బిపి షుగర్ వారిని ప్రభుత్వ ఆసుపత్రి ఎన్సీడీ క్లినిక్ తరలించాలని. తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంధ్యా కిరణ్ మై,డాక్టర్ జి రాజు,డాక్టర్ ప్రసన్న రాణి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్లు, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది, వరలక్ష్మి, తిరుమలేష్ రెడ్డి, నరేంద్రబాబు, శ్యాంసుందర్ పాల్గొన్నారు .

ఆలయాలకు విరాళం

నవతెలంగాణ- అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు కర్నూలు జిల్లాకు చెందినవి. సత్యనారాయణ, డి. లక్ష్మీకాంతా రెడ్డి, చింతన్న, కే.వి. రమణా రెడ్డి, కళ్లా రమణా రెడ్డి లు రానున్న మహా శివరాత్రి ఉత్సవాలలో అన్నదానం నిర్వహిం చేందుకు గాను శుక్రవారం రూ.55,116ల చెక్కును విరాళంగా ఆలయ కార్య నిర్వహణాధికారి పురేందర్ కుమార్‌కు అందజేశారు. విరాళం అందజేసిన దాతలకు పురేందర్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ 5

జోగులాంబ-గద్వాల

శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

- ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాలకు ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ యాక్షన్ ప్లాన్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వినాలని, లఘు పరీక్షలు తప్పక రాయాలన్నారు. గతంలో వచ్చిన మార్కుల కంటే ఎక్కువ వచ్చేందుకు కృషి చేయాలన్నారు. దాని కోసం ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఇచ్చిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక అధ్యాపక బృందం విద్యార్థులు తప్పక పాటించాలరన్నారు. వెనుకబడిన విద్యార్థులకు పునరశ్చరణ తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు అన్ని పరీక్షలు రాస్తూ తమ ప్రతిభను కనబర్చి పబ్లిక్ పరీక్షలో జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం హృదయరాజు, ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



కార్మికులను ఒత్తిడికి గురిచేయొద్దు : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

హామీల అమలు కోసం ఉద్యమిస్తున్న తమపై అధికార యంత్రాంగం ఒత్తిడీ తీసుకురావద్దని తెలంగాణ సివిల్ సప్లై హమాలీస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ కోరారు. శుక్రవారం మూడవరోజు హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తున్నామని , తమ సమస్యలను ప్రభుత్వం అధికార యంత్రాంగం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా అధికార యంత్రాంగం సమ్మె విరమించమని తమపై ఒత్తిడీ తీసుకురావడం సరైంది కాదన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా అధికార యంత్రాంగం ఎగుమతి, దిగుమతి నూతన రేట్లను చర్చల ద్వారా అంగీకరించిందని, సమ్మెకు సంబంధించి అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ముందస్తు సమ్మె నోటీసులు అందచేసిన ఎటువంటి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం మూడు నెలలు పూర్తయిన ఇప్పటివరకు జీవో జారీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు . అధికార యంత్రాంగం తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హామీల అమలుకు సంబంధించి జీవో విడుదల చేసి నూతన రేట్లను పెంచాలని కోరారు .ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు నరేష్, గోవిందు , అంజనేయులు , చిన్న నందకిషోర్ , భాస్కర్ సాయమ్మ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ (సహాయం చేసే చేతులు) చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల జిల్లా వ్యాప్తంగా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలోని 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తన చేతుల మీదుగా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు పాఠశాలకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ట్రిబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డం కృష్ణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ మురళి, హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు మమత రత్న సింహారెడ్డి, కమిటీ సభ్యులు అశోక్ కుమార్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, విష్ణు ఆచారి, మహేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల మెటీరియల్ అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ మైనారిటీ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్, ఆర్ ఆర్ బీ, బ్యాంకింగ్ తదితర ఉద్యోగాల భర్తీకై పోటీ పరీక్షల నిమిత్తం నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.పీ. రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తుకు సంబంధిత ధ్రువ పత్రాలను జత చేసి ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయము, రూమ్ నెం.8 ఐ డీ ఓ సీ కాంప్లెక్స్‌లో సమర్పించాలని ఆయన కోరారు.

యూటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్)నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని కలెక్టర్ బీఎం సంతోష్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఈ సందర్భంగా కలెక్టర్‌తో ఏకోపాధ్య పాఠశాలలకు విద్యావాలంటీర్‌ని ఇవ్వాలి అని అడగగా వచ్చే విద్యాసంవత్సరం ఆలోచన చేద్దాం అన్నారు.టీఎస్ యూటీఎఫ్ నిరంతరం ఉపాధ్యాయ, విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. గోపాల్ , ఉపాధ్యక్షులు కుమార్ నాయుడు, కోశాధికారి వెంకటరమణ, జిల్లా కార్యదర్శులు బీసన్న తిలక్ రాజశేఖర్, హుస్సేన్ చక్రధర్,ఆంజనేయులు, రాముడు, చిరంజీవి నాయుడు, బయ్యాన్న, మద్దిలెట్టి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ కాలేజీనీ మూసి వేయాలి

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే తిరుమలేష్

నవతెలంగాణ - మల్దకల్

మేడ్చల్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలను మూసి వేయాలని పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల గర్ల్స్ హాస్టల్ బాత్రూంలలో వీడియోలు తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో యాజమాన్యం కూడా కారకులేనని, యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాల అనుమతులను రద్దు చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కళావాల యాజమాన్యం, ఘటనకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ, నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేందర్ గౌడ్, మల్లికార్జున్ , శ్రావణ్ , నాని , శివ తదితరులు పాల్గొన్నారు.



విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన..

మహనీయురాలు సావిత్రిబాయి పూలే : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భవిష్యత్ తరాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి మహిళల విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన మహనీయురాలు, గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే అని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా విద్యా వ్యాప్తికి అపార కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలను గౌరవిస్తూ, తెలం గాణ ప్రభుత్వం ఆమె జయంతిని జనవరి 3న మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల్ జిల్లాను విద్యా అక్షరాస్యతలో ముందంజలో నిలపడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చిన్నప్పటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల జీవితంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు.ఉపాధ్యాయులు చెప్పే మార్గదర్శకత్వమే గుణం, స్వభావం, లక్ష్యసాధనకు బాటలు వేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారాని అన్నారు. ఉపాధ్యాయులు బాల్య వివాహాలను నిరోధించి, మహిళా అక్షరాస్యతను పెంచి, ఉపాధి పెంచే విధంగా పని చేయాలన్నారు. ఉపాధ్యా యులు రోల్ మోడల్‌లుగా ఉండాలని అన్నారు. ఒక అమ్మాయి చదువుతో, ఆ గ్రామం మొత్తం విద్యావంతమవుతుందని, విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిని గుర్తించి, ప్రభుత్వం మహిళా టీచర్స్ డేను నిర్వహిస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం అన్ని రంగాలలో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. జిల్లాలోని గట్టు, కేటీదొడ్డి గ్రామాలలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయు నులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు, గద్వాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొ డప్ప, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బా బు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో..
మహిళల హక్కుల సాధనకు పోరాడుదాం
- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో.. మహిళల హక్కుల సాధనకు పోరాడుదాం అని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద అన్నారు. గద్వాల జిల్లా కేంద్రం లో ఓ ప్రైవేట్ కాలేజీలో శుక్రవారం సావిత్రీబాయి పూలే 194వ జయంతి సంద ర్భంగా మహిళ సాధికారత , హక్కుల పరిరక్షణ అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి కాలేజీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడ్వొకెట్ మధుసూదన్‌బాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై వివ క్షత, అణచివేత కాలంలో ఉన్నత విద్యను అభ్యసించి, జాతీయ మహిళా ఉపాధ్యాయురాలుగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళలతో పాటు బీసీ, దళిత,గిరిజన, మైనారిటీ, వర్గాల అత్యున్నతికి కృషి చేశారన్నారు. సంఘసంస్కర్త, రచయిత్రి,అంటరానితనానికి వ్యతిరేకంగా, మహిళల పట్ల వివక్షతకు వ్యతిరేకంగా, సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయురాలని అన్నారు. ఆమె స్ఫూర్తితో నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరా డాలని, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ధైర్యంగా నిల బడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రత్నమ్మ, రాణి, ఉపాధ్యాయులు పుష్ప లత, అరుణ, సౌమ్య, రజిత, యమున తదితరులు పాల్గొన్నారు.

వివక్షలేని సమాజం కోసం పోరాడుదాం..
- ప్రజా సంఘాల నాయకులు

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో వివక్ష లేని సమాజం కోసం పోరాడదామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే 194వ జయంతిని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు వితంతువుల అభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే నిరంతరం పోరాటం చేశారన్నారు. సావిత్రిబాయి స్ఫూర్తితో బాలిక విద్య కోసం పోరాటాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారేన్న , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ , జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , హుజరప్ప , భాస్కర్ , సుందరరాజు , అంజి , వెంకటేష్ , ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు
సావిత్రిబాయి పూలే : ప్రిన్సిపాల్

పూలే జయంతిని పురస్కరించుకొని పీజీ సెంటర్ గద్వాల ఆవరణలో సావిత్రీబాయి, తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు - సావిత్రీబాయి అని, మహిళా విద్యకు దిక్సూచి అని, సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సామజిక విప్లవకారిణి అని ఆమె సేవలను కొనియాడారు. డా. మంగళగిరి శ్రీనివాసులు, విద్య, ఉపాధి, వ్యాపార, రాజకీయ రంగాలలో మహిళలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అం`వింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపీనాథ్ రాథోడ్, డా. మహేందర్, డా. రావిశేరిన్, వీ.గణేష్, నవీన్ కుమార్, మహమ్మద్ రాఫి, లక్ష్మయ్య, డా. వేణు గోపాల్, శివశంకర్, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ..

పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఈరోజు భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, సమితి నాయకులు లక్ష్మన్న గోపాల్, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంఘసంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మాజీ జెడ్పీ చైర్పర్సన్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పలు రుగ్మతలను రూపుమాపడానికి విశేషంగా కృషి చేసిన..స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మమ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి,మాల మహానాడు శ్రీనివాసులు, డీటీడీసీ నరసింహులు, పులిపాటి వెంకటేష్, పాతపాలె ఆనంద్ గౌడ్, భాస్కర్ యాదవ్, డీ.ఆర్.శ్రీధర్, జమ్మిచేడు సురేష్, ఆనంద్, పూడూర్ ఈశ్వర్, తిమోతి,చేపల చిన్నసద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, దడవాయి నర్సిములు, దౌదర్ పల్లి గోపాల్ వర్మ జనార్ధన్, బిల్డర్ రామకృష్ణ, ఏకే.వెంకటన్న, వెంకటస్వామి ఆచారి, బంగీ నవీన్, వడ్డే కృష్ణ, మ్యడం రామకృష్ణ, ఆంజనేయులు, రాజశేఖర్, యువజన కాంగ్రెస్ గద్వాల మండల అధ్యక్షుడు కొళ్ల నర్సిములు, ఇటిక్యాల అధ్యక్షుడు సంకటి రాజేష్ కుమార్, బెందల రాజేష్,జగదీష్, వినోద్, విజయ్, లక్ష్మణ, లోకేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం..

మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘసంస్కర్త, మొదటి మహిళా ఉపాధ్యాయుని, రచయిత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులైన కే.ఏ జ్యోతి, ఎన్.సుజాత, బీ. శుభ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాలప్రధానోపాధ్యాయులు జీ సురేష్ , పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

ఎమ్మార్పీఎస్ నాయకులు బలిగేరా ఏసన్న ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం హృదయ రాజు ఆదేశం మేరకు.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కేస్ డీ రాజు ఆధ్వర్యంలో గట్టు మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాట్లాడుతూ భర్త అడుగుజాడలో నడుస్తూ చదువు నేర్పేందుకు సావిత్రిబాయి పూలే కంకణం కట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్.రాజు , రాజగోపాల్ ,మహేష్, రాఘవేంద్ర , దిలీప్ కుమార్, రంగస్వామి, భరత్ కుమార్ , శ్రీజ, సుప్రజ, విష్ణు ,అంజి ,శేఖర్ , అధ్యాపకేతర సిబ్బంది మ ణెమ్మగోపాల్ ,రమేష్, , మోహన్, నరసింహ,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

స్త్రీల అభ్యున్నతికి పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 193 జయంతి వేడుకలను ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాజ్యాధికారంను సాధించిన పుడే పూలే దంపతుల ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. పూలే దంపతుల ఆశ యాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపా ధ్యక్షులు మణికుమార్, ఆగిపోవు నగేష్, రంగన్న,స్వామి దా సు,యిర్మీయా, ఏసన్న, జయరామ్, సవారన్న, జాన్, నల్లన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

ధరూరు మండల కేంద్రంలో చదువులతల్లి సావిత్రి బాయి పూలే పూలే జయంతిని పురస్కరించుకొని జడ్.పీ.హెచ్.ఎస్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 11 మంది మహిళా ఉపాధ్యాయు లను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రబాబు , ఉపాధ్యాబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అలంపూర్

సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని సమసమాజ సేవా ట్రస్ట్ డైరెక్టర్ కె.నందు అన్నారు. శుక్రవారం అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సావిత్రిబాయి పూలే జయంతిని సమసమాజ సేవా ట్రస్ట్, కేవీపీఎస్, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.నందు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీచేయడాని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజు, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, టౌన్ కార్యదర్శి అయ్యప్ప, నరసింహ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ, గంగన్న, మాలిక్ భాష, జయన్న, భారతి, రూపప్రియ, మాధవి, లక్ష్మీకాంతమ్మ, విజయ, ప్రమీల, భారతి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు రాముడు, బయన్న, యూటీఎఫ్ నాయకులు మాబు షాబ్, శ్రీనివాసులు, సుజ్ఞానం, వెంకట్ రాములు, సుజాత, పద్మ అన్నపూర్ణ, మరియమ్మ, రేవతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయురాలికి సన్మానం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని మండలానికి ఒక్కరి చొప్పున ఉత్తమ ఉపాధ్యాయురాలను జిల్లా అధికారులు గుర్తించారు. శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించిన మహిళ ఉపాధ్యాయురాలను కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. అలంపూర్ మండల నుంచి అలంపూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్(హెచ్) నందు పని చేస్తున్న ఉపాధ్యాయురాలు టీ.సరోజ ను కలెక్టర్ బీఎం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు సన్మానించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి తమను సన్మానించినందుకు మహిళా ఉపాధ్యాయులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.


ధరూర్‌లో..


ఇటిక్యాలలో..


జోగులాంబ గద్వాల్లో..


జోగులాంబ గద్వాల్లో..


జోగులాంబ గద్వాల్లో..


జోగులాంబ గద్వాల్లో..


జోగులాంబ గద్వాల్లో..


అలంపూర్‌లో..


అలంపూర్‌లో..


గట్టులో..


మల్దకల్‌లో..

6

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండలంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని.. ప్రజలు సర్వేలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట, జకినాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను సందర్శించి.. నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలు కూడా నాటాలని సూచించారు. మండల పరిధిలోని మిగిలిన అన్ని నర్సరీలలో సీడ్స్ డిబ్లింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న తీరును పరిశీలించి, సూపర్ చెక్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సింహా ఇబ్రహీం, ముస్తఫా, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇరుకుల రామకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-వెల్దండ

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఇరుకుల రామకృష్ణను నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవలో ఆర్యవైశ్య మహాసభ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రామకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణను, జిల్లా వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు సుదర్శన్, యాదనాగేశ్వర రావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు, హకీమ్, రాజేష్, హరికృష్ణ, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన వట్టెల భాస్కర్ మేనల్లుడు అఖిలేష్ అనారోగ్య కారణంగా నిమ్స్ ఆసుపత్రి హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావుకి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయడంతో వెంటనే స్పందించి మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా రూ.2లక్షల 25వేల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. చెక్కును కోడేరు మండల కాంగ్రెస్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం(బాబు), కాంగ్రెస్ నాయకుల అందజేశారు.

మహిళా సంఘం సభ్యులకు కోడి పిల్లల పంపిణీ



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్రా గ్రామానికి చెందిన యాదమ్మ , రజిత , వెంకటమ్మ మరో ఇద్దరు మహిళా పేరిట ఐకేపీ ద్వారా మంజూరైన కోడి పిల్లల ను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిసీ గిరి మాట్లాడుతూ.. రచూర్ లోనీ మదర్ యూనిట్ బాక్ యాడ్ పౌల్ట్రీ స్కీమ్ ద్వారా ఒక్కొక్కరి రాజశ్రీ నాట్ ఫిడ్ ను 20 కోడిపిల్లలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసి రాములు, గ్రామ సంఘం అధ్యక్షురాలు మేకల యాదమ్మ వోఓఏ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి నవశకం..

అందిపుచ్చుకుంటేనే అందలం

- కల్వకుర్తి యువతకు స్కిల్ ప్యాక్టరితో మహర్దశ
- నిర్వీర్యం అయ్యి ఉన్న నైపుణ్యం వెలికి తీయడం ఉద్ధేశ్యం
- నైపుణ్యం కల్గిన వారిని ఆయారంగాలకు పంపడమే లక్ష్యంగా
- త్వరంలో ఓ కంపెనీ ఏర్పాటుకు కసరత్తు
- ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ ఆధ్వర్యంలో ప్యాక్టరీకి మూహుర్తం
- ఆనందం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యువకుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రయోజకులుగా మార్చడానికి ప్రభుత్వ సహకారం ఉన్నా.. లేకున్నా.. స్వచ్ఛందంగా స్వంత డుబ్బులతో ఓ స్కిల్ ప్యాక్టరీని ఏర్పాటు చేసి నవశకానికి నాందిపలికేందుకు కల్వకుర్తి సిద్ధమవుతోంది. విద్యార్థులు ఆయా రంగాలలో ప్రతిభా పాటవాలు ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్న ఈ తరుణంలో సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ వేగుచుక్కలా మారాడు. ఏ దేశ భవిష్యత్తు అయినా యువతపైనే ఆధారపడి ఉందన్న నగ్న సత్యాన్ని గ్రహించిన వారిలో కొందరే ఉంటారు. అలాంటి కోవకు చెందిన వారే ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి. స్వతహగా వ్యయ ప్రయాసాలకు ఓర్చి జాతీ నిర్మా ణంలో తన వంతు పాత్ర పోషించడానికి కల్వకుర్తిలో కంకణ బద్దులై కదిలారు. మేక్ ఇన్ ఇండియా పేరిట స్వదేశీ పరిజ్ఞా ణంతో ఎన్నో నూతన ఆవిష్కరణలకు తెరలేపారు. అదే ఒరవడి కొనసాగించి స్థానిక యువత నైపుణ్యాలను వెలికి తీయడా నికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత యువతకు మహార్దశ వచ్చినట్లే అని చెప్పవచ్చు. రకరకాల పరిశోధనలు జరిగి అద్భుతమైన ప్రజా ఉపయోగకరమైన సాధనాలు కనిపెట్టారు. గాలిలో ఎగరడం నీటిలో ఈదడం, టన్నెల్ ద్వారా నీటిని పంపడం, రవాణా సౌకర్యం మెరుగు పరచడం వంటి చేశారు. కరోనా వంటి ప్రమా ధరకమైన వైరస్‌కు ఇంజక్షన్ కనిపెట్టారు. గంటల వ్యవధిలో భూభాగాన్ని చుట్టి వస్తున్నారు. మానవ తెలివి తేటలతో భూ మండలాన్ని ఒక కుగ్రామంగా మార్చుకున్నారు. ఇంత జరిగినా సమాజంలో ఓ వెలితి కనిపిస్తోంది. నిరుద్యోగ సంక్షోభం ఏర్పడిం ది. ఉద్యోగాలు లేక ఉపాధి కరువై యువత నిర్వీర్యమవుతుంటే చూసి వారి బాధకు తట్టుకోలేక ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్కిల్ ప్యాక్టరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

స్కిల్ ప్యాక్టరీ వల్ల..

ఒక ఫ్యాక్టరీలో సరుకులు ఎలా ఉత్పత్తి అవుతాయో స్కిల్ ప్యాక్టరిలో సైతం యువ తకు నైపుణ్యం కల్పించి కంపెనీకి ఉపయోగపడేలా యువతను తీర్చి దిద్ధుతారు. ఐటి, ఫార్మ ఇనుము, కాస్మోటిక్ డైరీ, వ్యవసా యం, జర్నలిజం చివరికి రాజకీ యాలలో సైతం నైపుణ్యం కల్గిం చే పని స్కిల్ ప్యాక్టరీ చేస్తోంది. ప్యాక్టరీలో నైపుణ్యం కల్గించే పని వచ్చిన వారిని వారు ఏ ప్యాక్టరీకి అవసరం ఉంటుందో వారికి అప్పచెప్పు తారు. ఇదంతా ప్యాక్టరీ వారే చూసుకుంటారు. ఫ్యాక్టరీ లో నైపుణ్యం కల్గించడం నైపుణ్యం కల్గిన వారిని అవసరమైన కంపెనీలో చేర్చడం వంటి పనులు చేసి యువతలో భరోసా నిం పుతోంది. ఈ నెలలోనే కల్వకుర్తిలో ఏర్పాటు చేయడం ద్వారా నిరూద్యోగ యువతకు మహార్దశ రానుంది.





ప్యాక్టరీ ద్వారా యువత నైపుణ్యం పెంచుకోవచ్చు..



తెలంగాణ స్కిల్ ఫ్యాక్టరీలో యువత చేరితే వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ప్రయోజకులను చేసే బాధ్యత స్కిల్ ప్యాక్టరీ తీసుకుంటుంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు లేక ఆందోళనలో ఉన్నారు. వీరికి భరోసా ఇవ్వడానికే స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నాం.ఈ ప్యాక్టరీలో చేరి ప్రయోజకులుగా మారి కుటుంబానికి మేలు చేకూరేలా ఉద్యోగస్తులుగా మారాలని నేనుమనుస్ఫూర్తిగా కోరుతున్నా.

– సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,
ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ

స్కిల్ ప్యాక్టరీ ఏర్పాటు శుభ సందర్భం..



నైపుణ్యం లేక యువత నిర్వీర్యం అవుతోంది. ఈ దశలో స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు శుభసూచకంగా బావించవచ్చు. ఈ కంపెనీ వల్ల యువతలో నైపుణ్యం పెరిగి ప్రయోజకులుగా మారుతారు. కంపెనీలో ఉద్యోగం రావడంతో ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో జీవనం సాగిస్తారు. ఏది ఏమైనా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఏర్పాటు చేసే స్కిల్ ఫ్యాక్టరీ ఆహ్వానించదగ్గ పరిణామం.

– బాబూరావు జనరల్ మేనేజర్,
పరిశ్రమల కేంద్రం, మహబూబ్‌నగర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి

- ఇంటర్మీడియట్ డిప్యూటీ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మారెడ్డి

నవతెలంగాణు-అలంపూర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఇంటర్మీడియట్ డిప్యూటీ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎం. లక్ష్మారెడ్డి అధ్యాపకులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, అకాడమిక్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులను గ్రూప్ లుగా విభజించి పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. లాంగ్ అబ్సెంట్ విద్యార్థుల, డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను తెలుసుకొని వారిని కళాశాలకు రప్పించడానికి తీసుకోవలసిన పలు సూచనలు చేశారు.

సబ్జెక్టు వారిగా అధ్యాపకులతో సమావేశం నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి మార్గనిర్దేశం చేశారు. గణితం, సైన్స్ విద్యార్థులకు ఎంసెట్ క్లాసులు తీసుకొని ర్యాంకులు వచ్చే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు ఆదేశించారు. కమిషనర్ ఆదేశానుసారం 90 రోజుల యాక్షన్ ప్లాన్‌ను క్రమం తప్పకుండా అమలు చేయడం వలన కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి, ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెరుగుతాయని అన్నారు.

కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయరాజు, కళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మావతి, అధ్యాపకులు సుధారాణి, ఎన్.రాముడు, డి.రాజు, రామచంద్రయ్య, రఘువీర్ కుమార్, వెంకట రాణి, లైబ్రరీయన్ మదన్ మోహన్, మునిస్వామి,ఎం రాముడు వేణుగోపాల్, రేణుక, అనసూయ, రాఘవేంద్ర, తిరుపాల్, షేక్షవలి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

శనివారం | జనవరి 04 .2025 | www.navatelangana.com

పెద్దమ్మవ్వ దేవరకు బీఆర్ఎస్ నాయకులు..

నవతెలంగాణ - గట్టు

మండలం తప్పట్ల మొరుసు గ్రామం ఊర దేవరకు బీఆర్ఎస్ యువ నాయకులు మోహన్‌గౌడ్ , బొప్పల శీను మోహన్ గౌడ్ ఆహ్వానం మేరకు విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని బీ ఆర్ ఎస్ నాయకులను కలిసి ప్రస్తుత, భవిష్యత్ పార్టీ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాస హనుమంత నాయుడు , వడ్డేపల్లి లక్ష్మారెడ్డి, జోగులాంబ దేవాలయం మాజీ చైర్మన్ రవి ప్రకాష్ గౌడ్, సింగల్ విండో మాజీ చైర్మన్ రాముడు , బీఆర్ఎస్ నాయకులు ఆర్ కిషోర్ టీఆర్ఎస్ యువ



నాయకులు, జై నడిగడ్డ యువత చీఫ్ కోఆర్డినేటర్ బొమ్మల రామకృష్ణ ,నాయకులు రాము, తుప్పత్రల వీరేష్ , జై నడిగడ్డ యువత జిల్లా కో ఆర్డినేటర్స్ వీరేష్ సత్యం,రామక్రిష్ణ, మోహన్‌గౌడ్, తాటికుంట మధు , మెడికొండ తిమ్మప్ప, తాటికుంట ఉపసర్పంచ్ వీరేష్ ,శివన్న చిన్న,రాముడు, దేవబండ రాముడు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ హరి హర పుత్ర అయ్యప్పస్వామి 32వ మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ,కలశాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి, రాష్ట్ర కల్లుగీత సంగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ చేతుల మీదుగా అభిషేకం ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, అయ్యప్ప స్వామి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తపస్వీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆత్మకూరు

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆత్మకూరు ఎంపీడీవో ఆఫీసు ఆత్మకూరు ఎంఈఓ కొండాపురం బాలరాజు, అమరచింత ఎంఈఓ భాస్కర్ సింగ్ గార్ల చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్ర మంలో జిల్లా బాధ్యులు విజయ భాస్కర్ రెడ్డి , కృష్ణ , రామన్ గౌడు, వెంకటయ, వెంకటేశ్వర్ రెడ్డి భాస్కర్ , మల్లేష్ యాదవ్, బాలు నాగరాజు , శాంతన్న, అమరచింత అధ్యక్ష కార్యదర్శులు కోట్ల కృష్ణయ్య , ఒగ్గు రమేష్ , ఆత్మకూరు అధ్యక్ష కార్యదర్శులు ఉమా శంకర్ నారాయణ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో సరితమ్మ

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని సోంపురం గ్రామంలో చంద్రశేఖర్, నాగమ్మ ల వివాహ వేడుకల్లో మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ శ్రీనివాసులు, చిన్నపాడు ఆంజనేయులు, పాతపాలెం ఆనంద్ గౌడ్, జమ్మిచేడు ఆనంద్, ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,ఓబులోనిపల్లి పరుశరాముడు, అంజి,తిమ్మప్ప తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి

- **ఇంటర్మీడియట్ డిప్యూటీ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎం. లక్ష్మారెడ్డి**

నవతెలంగాణ-అలంపూర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఇంటర్మీడియట్ డిప్యూటీ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మారెడ్డి అధ్యాపకులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, అకాడమిక్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులను గ్రూప్ లుగా విభజించి పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. లాంగ్ అబ్సెంట్ విద్యార్థుల, డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను తెలుసుకొని వారిని కళాశాలకు రప్పించడానికి తీసుకోవలసిన పలు సూచనలు చేశారు. సబ్జెక్టు వారిగా అధ్యాపకులతో సమావేశం నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి మార్గనిర్దేశం చేశారు. గణితం, సైన్స్ విద్యార్థులకు ఎంసెట్ క్లాసులు తీసుకొని ర్యాంకులు వచ్చే



విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు ఆదేశించారు. కమిషనర్ ఆదేశానుసారం 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను క్రమము తప్పకుండా అమలు చేయడం వలన కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి, ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెరుగుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయరాజు, కళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మావతి, అధ్యాపకులు సుధారాణి, ఎన్. రాముడు,డి రాజు,రామచంద్రయ్య, రఘువీర్ కుమార్, వెంకట రాణి, లైబ్రరీయన్ మదన్ మోహన్, మునిస్వామి,ఎం రాముడు వేణుగోపాల్, రేణుక, అనసూయ, రాఘవేంద్ర, తిరుపాల్, షేక్షవలి విద్యార్థినీ, విద్యార్థులు, ఉన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
- **కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి**

నవతెలంగాణ - వనపర్తి

సావిత్రి బాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జనవరి 3నసావిత్రి బాయి పులే జన్మ దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో సావిత్రి బాయి పులే 194వ జయంతి వేడుకలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలుగా ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టరు తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి , జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.











